
# పన్నుల ముళ్ల కంపలో రాజకీయాల కంపు!



నెల్లూరు సర్వోదయ కాలేజీలో సింహపురి సాంస్కృతీ సమాఖ్య నిర్వహించిన ఉగాది సంబరాల్లో పిల్లల డాక్టర్ రవికుమార్ ఆయన సతీమణి వసంతలక్ష్మిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ఎస్.ఆర్.కె.స్కూల్ కరస్పాండెంట్ కృష్ణమూర్తి. చిత్రంలో వై.వి.రామిరెడ్డి, కార్యక్రమ నిర్వాహకుడు మెజీషియన్ రాంజీ కూడా వున్నారు.

నెల్లూరు మున్సిపల్ పాలకులు, అధికారులు ఇళ్ల పన్నుల ముళ్లకంపలో ఇరుక్కుపోయారు. దీంతో గత ఒకటిన్నర నెలలుగా పన్నుల పెంపుపై ఉద్యమాలు, ప్రతి ఉద్యమాలు, వాగ్వివాదాలు, ఆరోపణ ప్రత్యారోపణలు, రాజకీయ నాటకాలు తప్ప చిల్లిచిండబ్బు పని జరగడం లేదు. ఇళ్ల పన్నుల బురద తనకు అంటుకోకూడదన్న అభిప్రాయంతో చైర్‌పర్సన్ అనురాధ మహా తెలివిగా పావులు కదుపుతోంది. పది మందికి తెలిసే అవకాశం దొరికినప్పుడల్లా ఇళ్ల పన్నుల పెంపు పాపం కమీషనర్ మీదకు నెట్టివేసే ప్రయత్నం చేస్తోంది. పన్నుల పెంపు అధికారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా లేదని అందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కూడా దీంతో సంబంధం లేదని నిఖార్సయిన అబద్ధాన్ని, నమ్మకంగా చెబుతోంది. అటు తెలుగుదేశానికి ఇటు కాంగ్రెస్‌కు కాకుండా పోయిన కౌన్సిలర్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని అడ్డం పెట్టుకొని కమీషనర్‌పై వంటరి పోరాటం చేస్తోంది. పన్నుల పెంపు పాపాన్ని కమీషనర్ మీదకు నెట్టి, ఆయనను ఇబ్బంది పెట్టి నెల్లూరు నుంచి టాటాకు కట్టి తరమాలన్నది ఆమె అసలు ఉద్దేశం. అయితే మంత్రి చంద్రమోహన్ రెడ్డి మాత్రం పన్నుల పెంచుకోమని కమీషనర్లకు అధికారం ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వమేనని గురువారం నాడు నెల్లూరులో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో కల్లా నెల్లూరులోనే పెంచిన పన్నుల శాతం తక్కువని, అందువల్ల నెల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధిని కోరే వారందరూ పెంచిన పనులను కట్టి తీరాల్సిందేనని అన్నారు. గత తొమ్మిదేళ్లుగా నెల్లూరు ప్రజలు తప్పుడు కొలతలు, మోసపు విధానాల ద్వారా మున్సిపాలిటీకి తక్కువ పన్నులు చెల్లించారని, ఇకనైనా నిజాయితీగా పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పడమని కోరారు. పన్నుల పెంపుపై మంత్రివర్యులు ప్రకటన చేస్తున్న సమయంలో చైర్‌పర్సన్ అనురాధ కూడా ఆయన పక్కనే ఉంది. కౌన్సిల్ మీటింగ్‌లోనో, విలేకరుల వద్దనో పన్నుల రద్దుకు తాను ముందుంటానని చెప్పి అనూరాధమ్మ, మంత్రిగారు పన్నుల పెంపును సమర్థించడమే కాకుండా, తొమ్మిదేళ్లుగా నెల్లూరు ప్రజలు తప్పుడు కొలతలతో మున్సిపాలిటీకి తక్కువ పన్నులు చెల్లించిన మోసగాళ్లని నిర్దేశించినప్పుడు కూడా కనీసం అభ్యంతరం చెప్పలేదు. పెంచిన పన్నులు తగ్గించమని కోరలేదు. బయట మాత్రం ప్రచారం కోసం జనాన్ని నమ్మించేందుకు పన్నుల రదు విషయమె చైర్‌పర్సన్ చేస్తున్న ప్రకటనలకు, ఆమె చేతలకు పొంతన ఉండటం లేదు. పన్నులపై మంత్రి చంద్రమోహన్‌రెడ్డి చైర్‌పర్సన్ అనురాధ సమక్షంలో చేసిన ప్రకటన మరో వివాదానికి దారి తీసే అవకాశం కనపడుతోంది. తొమ్మిదేళ్లుగా నెల్లూరు ప్రజలు, తప్పుడు కొలతలతో మున్సిపాలిటీని ముంచేశారన్న మంత్రి ప్రకటనపై అఖిల పక్షం నేతలు ధ్వజమెత్తారు. రెండేళ్లుగా మున్సిపాలిటీలో అవినీతి - కుంభకోణాల వల్ల కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయినా పట్టించుకోని మంత్రి, ప్రజలే మున్సిపాలిటీకి టోపీ పెట్టారన్న భావనతో మాట్లాడటం విడ్డూరంగా వుందంటున్నారు. మంత్రి తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పి తీరాలని డిమాండ్ చేస్తున్నారు. పన్నుల విషయంలో చైర్‌పర్సన్ అనురాధ ఆడుతున్న నాటకం సోమిరెడ్డి దయతో బట్టబయలైందని ధ్వజమెత్తారు. మొత్తం మీద పన్నుల వ్యవహారంపై జరుగుతున్న ఉద్యమం మంత్రి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యల పుణ్యమా అని మళ్లీ ఊపందుకోనుంది.


ప్రజలకొకమాట
పార్టీలో మరొకబాట

**NLR 34303, 91 సన్నాలు**

విత్తనములు ఫౌండేషన్ సీడ్ నుండి అభివృద్ధి పరచబడినవి. దొరుకుచోటు...


**ఇప్పగుంట విజయభాస్కరరెడ్డి**
బుచ్చిరెడ్డిపాళెం
ఫోన్: 73447
సెల్: 98480 39640



**జమీన్‌రైతు**
**చందా**
సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు



## ఉత్తరక్రియలు



**కీ॥శే॥ పి.చెంచురామయ్యగారు**
Ex. MLA, ఉదయగిరి
జననం: 9.3.1928 మరణం: 14.4.2002

మా ఇంటి దైవం, ఉదయగిరి మెట్ట ప్రాంత ప్రజల ఆశాజ్యోతి, దాహార్తి తీర్చిన నాయకుడు, నైతిక విలువలకు మారుపేరు, అజాత శత్రువు, స్ఫూర్తిని ప్రసాదించి మాకు మార్గదర్శకులైన మా తండ్రి

## శ్రీ పి. చెంచురామయ్య గారు

తే14.04.2002ది ఆదివారం దైవసాన్నిధ్యం పొందారు

**ఉత్తరక్రియలు**

**తేది 24.04.2002 బుధవారం ఉ.10.30గం.లకు**

నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామం నందుగల మా స్వగృహంలో జరుగును. కావున తెలియజేయడమైనది.

| కుమారులు | కోడళ్లు |
|---|---|
| **పి.చెంచలబాబు యాదవ్** జిల్లా పరిషత్ ఛైర్మన్, నెల్లూరు | **డా. పి.సుజాత** |
| **పి.చెంచుబాలకృష్ణ అడ్వకేట్** | **పి.రజని** |
| **పి. చెంచుకిషోర్** సర్పంచ్, పున్నూరు | |

| కుమార్తెలు | అల్లుళ్లు |
|---|---|
| **కొండా చెంచులక్ష్మి** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు | **కొండా నాగార్జునరెడ్డి** B.Com.,B.L కాంట్రాక్టర్ |
| **జి.విజయలక్ష్మి** | **జి.సుధాకరరావు** M.Sc., |
| **కె. భాగ్యలక్ష్మి** | **కె.రమేష్** టీచర్ |
| **ఎన్. వాణిలక్ష్మి** | **ఎన్.వెంకటరెడ్డి** అడ్వకేట్ |
| **కె.ఇందిర లక్ష్మి** | **కె.గిరిధర్** కాంట్రాక్టర్ |

**మనుమలు మరియు మనుమరాళ్లు**

**అమర్‌చంద్** B.E, **అనుపమ** M.A - (భర్త) **కాంతారావు** ఛార్టర్డ్ అకౌంటెంట్, **చెంచు ధీరజ్, కావ్య, జీవన్, చెంచు రమ్య, తేజ, చరణ్**

# నెల్లూరు ముచ్చట్లు

[illegible]

## వెంకయ్యనాయుడు

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ముప్పవరపు వెంకయ్యనాయుడు తిరిక వెనుకాని 18, 19, 20 తేదీల్లో జిల్లాలో వుండి, వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కుమూరు ప్రాంతంలో వివిధ రోడ్ల ప్రారంభోత్సవాలు, పొదలకూరు మండలం సూరాయపాళెం గ్రామంలో బయోమాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్, పెన్నాబ్రిడ్జి రెండవ వంతెన శంకుస్థాపన వంటి ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## జనార్ధనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, నరసారావుపేట ఎమ్పీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి 21తేది నెల్లూరు వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో జరిగే జనచైతన్య యాత్రలో పాల్గొని రాత్రి హైదరాబాద్‌కు రైలెక్కుతారు.

## కావలిలో దోపిడీ దొంగల భీభత్సం

కావలి దక్షిణ ప్రాంతమైన పుల్లారెడ్డి నగర్‌లో గురువారం అర్ధరాత్రి ఐదుగురు దోపిడీ దొంగలు తుపాకులతో భీభత్సం సృష్టించారు. ఈ దోపిడీ దొంగలను అడ్డుకున్న ప్రజలు, పోలీసులపై, వీరు జరిపిన కాల్పుల్లో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పుల్లారెడ్డినగర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుమందిని పసిగట్టిన కొంత మంది విద్యార్థులు ఎల్ఐసి కార్యాలయంలోని వాచ్‌మెన్‌కు తెలిపారు. అతను వెంటనే పోలీసులకు చెప్పడంతో సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు ప్రజలతో కలసి దొంగలను అడ్డుకున్నారు. దీంతో దొంగలు 12బోర్ రకం తుపాకులతో కాల్పులు జరపగా ఎల్ఐసి వాచ్‌మెన్ డి. పరంధామయ్య, కానిస్టేబుళ్ల ప్రేమయ్య, మాధవరావులు గాయపడ్డారు. విషయం తెలుసుకొని కావలి పట్టణ సిఐ సాయిబాబు, ఎస్ఐలు వచ్చేసరికి దొంగలు పాపిరెడ్డిచెరువు లోపడి పారిపోయారు. విషయం తెలిసిన వెంటనే ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి సంఘటన స్థలానికి వచ్చి గాయపడిన వారిని విచారించి వారి ధైర్య సాహసాలను అభినందించారు. కావలిలో ప్రతిఏడాది వేసవికాలంలో దొంగల స్వైర విహారం రివాజయ్యింది.

## బయోమాస్ పవర్ ప్రాజెక్ట్

పొదలకూరు మండలం సూరాయపాళెం గ్రామం వద్ద 23.47కోట్ల వ్యయంతో నిర్మింప తలపెట్టిన బయోమాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్యనాయుడు 19తేది శంకుస్థాపన చేశారు. పర్యావరణానికి ఏ మాత్రం విఘాతం కల్గించని రీతిలో వేరుశనగ పొట్టు, కర్రముక్కలు, సుబాబుల్, ఊక, తవుడు ఆధారంగా ఇక్కడ ఆరు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. ప్రైవేటు రంగంలో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టును ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య సోదరుడు శీనయ్య నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టును 15నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకొన్నారు. ఏడాదికి 45 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ట్రాన్స్‌కో కొనుగోలు చేసేలా ఒప్పందం కూడా కుదిరింది. జిల్లాలో ఒక కొత్త పరిశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన బొల్లినేని సోదరులు అభినందనీయులు.

## పెన్నానదిపై రెండవ వంతెన

పెన్నానదిపై రెండవ వంతెన నిర్మాణానికి రేపు (20తేది) కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు శంఖుస్థాపన చేయనున్నారు.. చాలా కాలంగా ఈ పని పెండింగ్‌లో వుంది. 157కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే నెల్లూరు బైపాస్ రోడ్డు ప్రాజెక్ట్‌లో అంతర్భాగంగా పెన్నానదిపై రెండవ వంతెనను నిర్మిస్తారు. మొత్తం మీద 17కిలోమీటర్ల మేర బైపాసు రోడ్డు పనులు చేపడతారు. హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్, సోమా ఎంటర్‌ప్రైజస్‌ల సంయుక్త భాగస్వామ్యంలో ఈ పనిని 30నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకొన్నారు. బైపాసురోడ్డు, పెన్నానదిపై రెండవ వంతెన నిర్మాణం - పట్టణంలో ట్రాఫిక్ సమస్యను ఎంతగానో తగ్గిస్తాయనాలి.

## సంచలనం సృష్టించిన బాలుని హత్య

నెల్లూరు రాయాజీవీధిలో ఏడేళ్ల బాలుడు హరీష్ హత్య సంచలనం సృష్టించింది. హరీష్ ఐదేళ్ల క్రితం చిత్తూరు నుంచి నెల్లూరుకు వలస వచ్చిన విమల, గోపాల్ దంపతుల పెద్ద కుమారుడు, గోపాల్ రాయాజీవీధిలో టీ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. హరీష్ బుధవారం మధ్యాహ్నం ఐస్‌క్రీమ్ కావాలంటూ తల్లి వద్ద ఆరు రూపాయలు తీసుకొని బయటకువెళ్లి ఎంత సేపటికి తిరిగి రాలేదు. తల్లితండ్రులు రోజంతా వెతగ్గా ఫలితం కానరాలేదు. గురువారం ఉదయం పాల ప్యాకెట్ కోసం వచ్చిన హరీష్ తాత ఆ వీధిలో ఇస్త్రీ చేసే ఒక బండిపై బాలుడు శవమై పడివుండగా చూశాడు. పోలీసులు రంగ ప్రవేశం చేసి విచారణలో బాలుడ్ని హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. విజయవాడ నుంచి గురువారం రాత్రి వచ్చిన పోలీసు జాగిలం హరీష్ ఎదురింటిలోకి వెళ్లి వచ్చింది. ఇక్కడున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. హత్య వెనుక మిస్టరీ ఛేదిస్తామని టౌన్ సిఐ నజీర్‌బాష భరోసాగా చెప్పారు.

## వేణుగోపాలుని సేవకు లక్ష్మీనాథరెడ్డి

నెల్లూరులో ఘనచరిత్ర గల మూలపేటలోని వేణుగోపాల స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా మన్నెం లక్ష్మీనాథరెడ్డి 19తేది బాధ్యతలు స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దివంగత మన్నెం శ్రీనివాసులురెడ్డి కుమారుడైన లక్ష్మీనాథరెడ్డి తండ్రి మరణం తర్వాత 1981లో దేవాలయ పాలక వర్గ సభ్యుడయ్యారు. లక్ష్మీనాథరెడ్డి మూడేళ్లపాటు ఆలయ ఛైర్మన్‌గా



వుంటారు. ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడంతోపాటు, సరికొత్త ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పేందుకు శక్తి మేర శ్రమిస్తానని లక్ష్మీనాథరెడ్డి చెబుతున్నారు. పెద్ద పోరాటం చేసి తెచ్చుకొన్న ఛైర్మన్ గిరిని లక్ష్మీనాథరెడ్డి సద్వినియోగం చేసుకొని ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని, దీనికి మిగతా పాలక వర్గం సభ్యులు కూడా మద్దతిస్తారని ఆకాంక్షిస్తున్నాం.

## జమీన్‌రైతు కంప్యూటర్ ఆపరేటర్ మరణం


స్నేహశీలి, నిష్కపటి, జమీన్‌రైతు కంప్యూటర్ ఆపరేటర్ మామిడిపూడి రవి



(35) 16తేది ఆకస్మికంగా మరణించారు. వాకాడుకు చెందిన రవి స్వయం

తొరవ 8వ పేజీలో


# సంస్మరణ



మా తండ్రి

**బోగొల్లు నారాయణరెడ్డి** గారి

ఏడవ వర్ధంతి సందర్భంగా

వారి పవిత్ర ఆత్మకు శాంతి

చేకూరాలని ఆశిస్తూ.....

నిర్యాణం: 23.4.1995 ఏడవ వర్ధంతి: 23.4.2002

- బి.మోహన్‌రెడ్డి, Architect, Engineer
Mohan Archotects (P) Ltd., Madras
- డాక్టర్ బి. ప్రభాకర రెడ్డి,
- బోగొల్లు పిచ్చమ్మ... భార్య
మరియు కుటుంబ సభ్యులు



# భూమిపూజ మహోత్సవ ఆహ్వానము

## 6 మెగావాట్స్ బయోమాస్ బేస్డ్ పవర్ ప్రాజెక్ట్

సూరాయపాలెం, పొదలకూరు (మం.), నెల్లూరు జిల్లా.

### శంఖుస్థాపన

**తేది: 19.4.2002 శుక్రవారం ఉ॥ 8.00గం॥లకు**

తెలుగుజాతి ముద్దుబిడ్డ మన నెల్లూరు జిల్లా వాసిగా కేంద్రంలో మొట్టమొదట

క్యాబినెట్ మంత్రి పదవి చేపట్టిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

**శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారి**

అమృత హస్తములతో జరుపబడును.

నెల్లూరు పార్లమెంట్ సభ్యురాలు

**డా॥ శ్రీమతి ఉక్కాల రాజేశ్వరమ్మ గారు**

చేజర్ల మండలం, మాముడూరులో ఉ॥ 8.15 గం॥లకు

బొల్లినేని రమణయ్య ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బి.సి. బాలుర హాస్టల్‌కి

ప్రారంభోత్సవము గావించెదరు.

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖామాత్యులు

**శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గారు**

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించెదరు.

**ప్రభుత్వ ప్రజా సంగమం (బహిరంగ సభ)**

తేది: 19.4.2002 ఉ॥ 8.30 గం॥లకు మాముడూరులో

ఆత్మకూరు నియోజకవర్గంలో జరుగుచున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపనలకు విచ్చేయుచున్న రైతు జనబాంధవుడు, నెల్లూరు జిల్లా కీర్తి ప్రతిష్ఠలను హస్తినలో చాటుతున్న మన ప్రియతమ నేత

**శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు** గారికి మరియు

ఆత్మకూరు అభివృద్ధికి సహకరించే అన్ని పార్టీల నేతలకు, రైతన్నలకు, పేద, బడుగు, బలహీన వర్గాలకు, హరిజన, గిరిజన సోదరులకు, ఆడపడుచులకు, అధికారులకు

*మా హృదయ పూర్వక స్వాగత సుమాంజలి.*



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



శ్రీమతి డా॥ ఉక్కాల రాజేశ్వరమ్మ



శ్రీ బొల్లినేని కృష్ణయ్య
ఆత్మకూరు శాసనసభ్యులు

**గౌరవ అతిథులు**

- శ్రీ చెంచలబాబు యాదవ్, జిల్లాపరిషత్ ఛైర్మన్, నెల్లూరు
- శ్రీ కట్టానారాయణయ్య, నెడ్‌క్యాప్ ఛైర్మన్
- శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి, శాసనసభ్యులు, అల్లూరు
- శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి, శాసనసభ్యురాలు, వెంకటగిరి
- శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, శాసనసభ్యులు, రాపూరు
- శ్రీ ఆనం వివేకానంద రెడ్డి, శాసన సభ్యులు, నెల్లూరు
- శ్రీ బల్లి దుర్గాప్రసాద రావు, శాసనసభ్యులు, గూడూరు
- శ్రీ వంటేరు వేణుగోపాల రెడ్డి, శాసనసభ్యులు, కావలి
- శ్రీ డా. పరసా వెంకటరత్నం, శాసనసభ్యులు, సూళ్ళూరుపేట
- శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, శాసనసభ్యులు, కోవూరు
- శ్రీ కంభం విజయరామిరెడ్డి, శాసనసభ్యులు, ఉదయగిరి
- శ్రీ బి. సుందరరామిరెడ్డి మాజీ శాసనసభ్యులు, ఆత్మకూరు

**ప్రభుత్వ ప్రజా సంగమం (బహిరంగ సభ)**

**తేది 19.4.2002 ఉ॥ 11 గం॥లకు**

**ఆత్మకూరు పట్టణములో**

ఈ కార్యక్రమానికి తామెల్లరూ తప్పక విచ్చేసి ఆశీస్సులందించవలసిందిగా కోరుచున్నాము.

మీ

**బొల్లినేని శీనయ్య** M.Sc(Ag)

మేనేజింగ్ డైరక్టర్

బి.శీనయ్య & కంపెనీ (ప్రాజెక్ట్స్) లిమిటెడ్

హైదరాబాద్

